

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 24-05-2026 పేజీలు : 16


## మన శరీరం ఎంత ఉష్ణోగ్రతను తట్టుకుంటుంది..?

- ఎన్ని డిగ్రీల వద్ద కాలి పోతుంది..?



11 పేజీలో...

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

-స్వామివారి క్షేత్రంలో రూ 99.55 కోట్లతో అభివృద్ధి

2 పేజీలో...

భువనగిరి మే 23(విజన్ ఆంధ్ర): యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ. 99.55 కోట్లతో ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .

కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వైభవంగా భూమిపూజ,

సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.

వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించిన వేద పాఠశాల భూమిపూజను నిర్వహించారు.



## 24 తేదీ నుంచి పని బంద్...

- షాబాద్ మండల సెంట్రింగ్ యూనియన్ కాంట్రాక్టర్ అసోసియేషన్
- తమ డిమాండ్ లు నెరవేరే వరకు సమ్మె

5 పేజీలో...



## మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం మాది

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నా
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పర్యటన
- అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



12 పేజీలో...

## గాజులరామారంలో ఫుట్ పాత్ 'ఆక్రమణల'పై ఉక్కుపాదం!

**ఉషా ముళ్లపూడి--రామ్‌కీ రోడ్డులో మున్సిపల్ సిబ్బంది భారీ డ్రైవ్.. జేసీబీలతో ఆక్రమ నిర్మాణాల కూల్చివేత**

గాజులరామారం, మే 23: (విజన్ ఆంధ్ర); రహదారుల ఆక్రమణదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజులరామారం పరిధిలోని ప్రధాన రహదారిపై శనివారం భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు




## మంచినీళ్ల బండ మహిళ కేసును 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

-నిందితురాలి అరెస్ట్, జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రశ్మీ పెరుమాళ్

7 పేజీలో...





## వడ్ల కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని బిజెపి ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

హుస్నాబాద్, బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్ బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో వడ్లు త్వరగా కొనుగోలు చేసి రైతుల ఇబ్బందులు దూరం చేయాలని స్థానిక తహసీల్దార్ కి బీజేపీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలను త్వరితగతిన పూర్తి చేయాలని తరుగు తేమ లేకుండా కొనుగోలు చేయాలని రైతులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ కొన్ని గ్రామాలలో లారీలు అందుబాటులో లేకపోవడం వలన రైతులు తమసొంత ట్రాక్టర్లపై వడ్లను తీసుకెళ్తున్నారన్నారు.రైతులకు ఇబ్బంది అవుతుంది కావున ఎక్కువ మొత్తంలో లారీలను సమకూర్చాలని డిమాండ్ చేశారు.రైతులకు ఏ ఇబ్బంది కలిగిన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంట మల్లయ్య బైరి అరుణ్ నెల్లి శ్రీనివాస్ మెరుగు రవి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో సబ్సిడీ జనుము విత్తనాలు

**- రూ.3110కే 40 కిలోల బ్యాగ్**

**- మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్**



మర్పల్లి , మే 23 (విజన్ ఆంధ్ర):మండలంలో 2026-27 వానకాలం సాగుకు సంబంధించి రైతులకు ఉపయోగపడే విధంగా 150 బ్యాగుల జనుము (పచ్చి రొట్టె) విత్తనాలు అందుబాటులోకి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ప్రతి బ్యాగ్‌లో 40 కిలోల విత్తనాలు ఉండగా, ఒక ఎకరానికి సరిపడే విధంగా వీటిని పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై ఒక్కో 40 కిలోల బ్యాగ్‌ను రూ. 3,110లకు రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రతి రైతుకు ఒక బ్యాగ్ మాత్రమే ఇవ్వబడుతుందని, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్, రైతు పాస్‌బుక్ వివరాలతో మర్పల్లి మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం ను సంప్రదించాలని సూచించారు.

## షార్ట్‌సర్క్యూట్ ఘటన బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, మే 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణం లోని 4వ వార్డులో శుక్రవారం షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది శనివారం ప్రమాద బాధితులైన లత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. ఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందించిన స్థానిక యువతను ఆయన అభినందించారు. బాధితులకు ప్రభుత్వం తక్షణ పరిహారం అందించాలని ప్రభుత్వం ను అధికారులను కోరారు. కౌన్సిలర్లు కమల, సిద్రాన్, మాజీ వైస్ చైర్మన్ సుదర్శన్, బీఆర్‌ఎస్ నాయకులు ఖలీమ్ రాకేష్, ఖలీల్, ఆర్ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్ఐ రమేష్ రెవిన్యూ అధికారులు ప్రమాద సంఘటన ను పరిశీలించారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భువనగిరి మే 23(విజన్ ఆంధ్ర): యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో రూ. 99.55 కోట్లతో ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .

కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో వైభవంగా భూమిపూజ,

సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.

వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ నిర్వహించిన వేద పాఠశాల భూమిపూజను నిర్వహించారు.యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి క్షేత్రంలో వేద పాఠశాల భూమిపూజ కార్యక్రమంను

కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామితో కలిసి భూమిపూజలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . అనంతరం పలు శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు . వేద పాఠశాలకు ,కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి ,వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి, పైకప్పు నిర్మాణానికి, రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి ,డార్మెటరీ హాల్స్ , దీక్ష పరుల సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీలు, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాసరాజు,దేవదాయ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

ఉన్నతాధికారులు, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపనల వివరాలు:-

వేద పాఠశాలకు కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి , వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గానికి పై కప్పు నిర్మాణానికి, రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి , డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

# మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

## - భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

యాదాద్రి మే 23 వలిగొండ (విజన్ ఆంధ్ర) రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని హనుమాన్ లక్ష్మీనరసింహస్వామి రైస్ మిల్లులను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అందుతున్న సౌకర్యాలు,ధాన్యం తరలింపు పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించి ధాన్యం నిల్వ ప్రక్రియ చేపట్టాలని ,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు లారీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని ధాన్యం తరలింపు ప్రక్రియలు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.

కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్లే దాన్యం సమస్యలు ఎదురవుతున్నాయని బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. తాలు శాతం అధిక ఉన్న ప్రాంతాల్లో రైతులు మిల్లర్లు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్ ఓ రోజారమణి డిటి బాలమణి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పోలేపాక జానకిరాములు నాయకులు గరిసె రవి తుమ్మల యుగంధర్ రెడ్డి జక్క జంగారెడ్డి బత్తిని లింగయ్య చిలుగురి సత్తిరెడ్డి కొండూరు సాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పొలంలో మంటలు అంటుకొని వ్యక్తి మృతి..

భూపాలపల్లి జిల్లా, రేగొండ,మే 23 (విజన్ ఆంధ్ర.). రేగొండ మండలంలోని రేపాక పల్లి గ్రామానికి చెందిన చాగర్ల చంద్రమౌళి (62 )తన పొలంలో మంటలు అంటుకొని శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం సాగర్ల చంద్రమౌళి తన పొలంలోని గడ్డిని కాలపెట్టే క్రమంలో మంటలు తన పొలం నుండి వేరే వారి పొలములకు వెళుతున్నాయని ఆర్పే ప్రయత్నం లో ముఖల్ల నొప్పులతో బాధపడుతున్న అతను పొలం నుండి పొలంలో నుండి వెళుతుండగా పొలంలో కింద పడిపోయాడు, లేవలేని ప్రయత్నంలో మంటలు బట్టలకు అంటుకొని చనిపోవడం జరిగింది, సంఘటన జరిగిన సమయంలో చంద్రమౌళి భార్య భాగ్యమ్మ కుమారుడు భాస్కర్ ఉన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్సై డి సుధాకర్ తెలిపారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి మే 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామ శివారులో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ తో రైతుల సాగునీటి బోర్లు, స్ప్రింక్లర్ పైపులు, మామిడి, టేకు, ఎర్రచందనం తోటలు కాలిపోయిన ఘటన స్థలాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. సుమారు 300 స్ప్రింక్లర్ పైపులు, 200 ఎకరాల తోటలు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఘటన జరిగి మూడు రోజులు గడిచినా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఎవరు ఇప్పటివరకు స్పందించలేదని అయన విమర్శించారు.

నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం పరిహారం అందించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



## కొండగట్టు అంజన్న చెంత జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక పూజలు



మల్యాల, మే 23 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎస్పీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో, వేదమంత్రాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్‌కు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

?ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, స్థానిక ఎస్సై నరేష్‌తో పాటు పలువురు ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమా

దుద్యాల్, మే 23(విజన్ ఆంధ్ర ): దుద్యాల మండల కేంద్రంలో హిందూ సమ్మేళనంలో సనాతన ధర్మం పాటిస్తూ హిందూ బంధువులు సంఘటితంగా మెలగాలని తెలం గాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శంకర స్వామి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు పాలమూరు విభాగ ధర్మ జాగరణ సంస్కృతి విభాగ ప్రముఖులు శ్రీ వేముల వెంకటేశ్వర శర్మ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప లోపల కులం గడప దాటితే హిం దువులం అనే నినాదంతో ప్రతీ హిందువు సం కల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు సామాజిక రథయాత్రలో భాగంగా పలు అనుభవాలను వివరించారు ప్రతిఒక్కరూ అసమానతలకు తావు లేకుండా హిందువుగా జీవించాలని పిలుపుని చ్చారు కులాలు వర్గాలుగా విడిపోతున్న హిందు వులంతా ఏకం కావాలని కోరారు భారత దేశ సం స్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందేలా కృషిచేయాలని అన్నారు గోమాతను కాపాడుకోవాలని సూచించారు

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం...

**- సీపీ సాయి చైతన్య..**

**మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా బోధన్ లో 32 సీసీ కెమెరాలు ప్రారంభించిన సీపీ..**

బోధన్, మే23 (విజన్ ఆంధ్ర) : బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్టణ పోలీస్ స్టేషన్ లో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా శనివారం 32 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాల ద్వారా పట్టణంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని, నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్ 5 చొప్పున కెమెరా లు వారి వార్డు భద్రత కోసం పెట్టాలని చెప్పారు. ఇది వారి భాధ్యత గా తీసుకోవాలని సూచించారు. నగల దుకాణాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరా లు పెట్టుకోవాలన్నారు. బోధన్ టౌన్ లో 32 కెమెరాలు పెట్టి సహకరించిన కదం ప్రమోద్ ను సీపీ సన్మానించారు. బోధన్ పట్టణంలో డ్రగ్స్ నివారణ , సైబర్ క్రైమ్ పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాల్ పెయింట్స్ వేస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్న సమీర్ ను అభినందిస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్)ఎన్.శుభం ప్రకాష్ , బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఎస్.హెచ్.ఓ. వెంకట నారాయణ, రుద్రూర్ సి.ఐ. కృష్ణ, రూరల్ ఎస్.ఐ. మచ్చేందర్, పట్టణ ఎస్ఐ మనోజ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్, వైస్ చెర్మన్ ఇలియాస్, బంగారం దుకాణల అధ్యక్షులు కథం ప్రమోద్, కౌన్సిలర్స్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# హనుమాన్ ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి

**దేవాదాయ శాఖ కొత్త నిబంధనలు అమలు**

**వివిధ సేవలకు రుసుములు ఖరారు**

**- ఆలయ చైర్మన్ శాతెల్లి రంగారెడ్డి వెల్లడి**

మర్పల్లి, మే 23 విజన్ ఆంధ్ర: హనుమాన్ ఆలయ సమగ్ర అభివృద్ధికి భక్తులు, గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఆలయ చైర్మన్ శాతెల్లి రంగారెడ్డి కోరారు. శనివారం స్థానిక హనుమాన్ మందిరంలో ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి ఆలయానికి కొత్త నిబంధనలు అందాయని తెలిపారు. ఇకపై ఆలయానికి వచ్చే భక్తులందరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల మేరకు ఆలయంలో నిర్వహించే వివిధ సేవలకు ప్రత్యేక రుసుములను ఖరారు చేసినట్లు వెల్లడించారు. భక్తులు సేవలకు సంబంధించిన నిర్ణీత రుసుములను చెల్లించి తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. ఆలయ ఆదాయం, ఖర్చుల నిర్వహణలో పారదర్శకత కోసం ఈ విధానం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సేవల రుసుములు ఇవే..

కొబ్బరికాయ కొట్టడానికి -- రూ.10/-

అర్చన టికెట్ -- రూ.21/-

,చందనం సేవ -- రూ.201/-

,వివాహ సమయం (వధువు తరపున) -- రూ.521/-,వివాహ సమయం (వరుడి తరపున) -- రూ.1,101/-, నిర్ణయించడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కైలాస జోషి, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు, ప్రముఖులు వీరేశం, మంగలి సుధాకర్, నరసింహులు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సిరిపురంలో ఘోరం: ఉపాధి కూలీలపై తేనెటీగల దాడి!

**- పనుల్లో ఉండగా ఒక్కసారిగా విరుచుకపడ్డ తేనెటీగల గుంపు**

**- 30 మంది కూలీలకు తీవ్ర గాయాలు.. నలుగురి పరిస్థితి విషమం**

**- మర్పల్లి, మోమిన్‌పేట ప్రభుత్వ ఆసుపత్రులకు తరలింపు**

మర్పల్లి, మే 23 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల పరిధిలోని సిరిపురం గ్రామ సమీపంలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమైన కూలీలపై ఒక్కసారిగా తేనెటీగల గుంపు దాడి చేయడంతో దాదాపు 30 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు మరియు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపురం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు శనివారం ఉదయం ముక్కిడగు సమీపంలో పనులకు వెళ్లారు. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో అందరూ పనిలో ఉండగా, ఒక్కసారిగా పెద్ద ఎత్తున తేనెటీగల గుంపు కూలీలపై విరుచుకపడింది. దీంతో భయభ్రాంతులకు గురైన కూలీలు ప్రాణాలు దక్కించుకోవడానికి కేకలు వేస్తూ చేలల్లోకి, పొలాల్లోకి, చెట్ల చాటుకు ఒకరినొకరు తోసుకుంటూ పరుగులు తీశారు. ఈ క్రమంలో పలువురికి గాయాలయ్యాయి.

ఘటన జరిగిన వెంటనే స్పందించిన స్థానికులు గాయపడిన వారిని అత్యవసరంగా మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, మరికొందరిని గ్రామంలోని క్లినిక్‌లకు, ఇంకొందరిని మోమిన్‌పేట ఆసుపత్రికి తరలించారు. మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నలుగురి పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉండటంతో వారిని అడ్మిట్ చేసుకొని ప్రత్యేక వైద్యం అందిస్తున్నారు. మిగతా కూలీలను మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్యుల పర్యవేక్షణలో (అబ్జర్వేషన్‌లో) ఉంచారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా వెంటనే తిరిగి ఆసుపత్రికి రావాలని వైద్యులు సూచించడంతో, వారిని తిరిగి సిరిపురం గ్రామానికి తరలించారు. అత్యవసర పరిస్థితుల కోసం ఐస్ బాక్సులు, ఇతర వైద్య సామాగ్రిని దగ్గరుండి సమకూర్చారు.



లిలితీవ్రంగా గాయపడిన బాధితులు

తేనెటీగల దాడిలో ఎక్కువ గాయపడిన వారిలో కుమ్మరి మామయ్య, రమణ గారి ఈశ్వరమ్మ, మంత్ బలవంత్ రెడ్డి, మాతో మల్ రెడ్డి, మోటు నాగయ్య, బట్టు ముత్తమ్మ, బట్టు బాలమని, ఎర్రోళ్ల నర్సమ్మ, ముళ్ళ నసినాబి సహా దాదాపు 30 మంది ఉన్నారు.

విషయం తెల్సిన వెంటనే గ్రామ ప్రజాప్రతినిధులు యాదయ్య బట్టు, కృష్ణారెడ్డి, తదితరులు ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి కూలీలకు మెరుగైన ఉచిత వైద్యం అందేలా చొరవ తీసుకున్నారు.

లిరెండు పూటల విధానంపై కూలీల ఆగ్రహం -- నిరసన:

ఈ ప్రమాదం నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలు కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కార్పొరేట్ స్థాయిలో అమలు చేస్తున్న ఈ 'రెండు పూటల ఫోటో క్యాప్చర్ ' విధానం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఉదయం పూట ఇలాంటి ప్రమాదాలు ఎదురవ్వడమే కాకుండా, మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ తాకిడికి గురికావాల్సి వస్తోందని మండిపడ్డారు. “వద్దు వద్దు.. రెండు పూటల విధానం మాకు వద్దు” అంటూ కూలీలు అక్కడే నిరసన కార్యక్రమం చేపట్టారు. అన్‌స్కిల్డ్ కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని, కూలీలకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# హిందూ సమ్మేళన కార్యక్రమం




దుద్యాల్, మే 23(విజన్ ఆంధ్ర ): దుద్యాల మండల కేంద్రంలో హిందూ సమ్మేళనంలో సనాతన ధర్మం పాటిస్తూ హిందూ బంధువులు సంఘటితంగా మెలగాలని తెలం గాణ రాష్ట్ర సాధు పరిషత్ అధ్యక్షుడు శంకర స్వామి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు పాలమూరు విభాగ ధర్మ జాగరణ సంస్కృతి విభాగ ప్రముఖులు శ్రీ వేముల వెంకటేశ్వర శర్మ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడప లోపల కులం గడప దాటితే హిం దువులం అనే నినాదంతో ప్రతీ హిందువు సం కల్పం చేసుకోవాలని పిలుపునిచ్చారు సామాజిక రథయాత్రలో భాగంగా పలు అనుభవాలను వివరించారు ప్రతిఒక్కరూ అసమానతలకు తావు లేకుండా హిందువుగా జీవించాలని పిలుపుని చ్చారు కులాలు వర్గాలుగా విడిపోతున్న హిందువులంతా ఏకం కావాలని కోరారు భారత దేశ సం స్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందేలా కృషిచేయాలని అన్నారు గోమాతను కాపాడుకోవాలని సూచించారు



## హనుమాన్ చాలీసా పారాయణం

దుద్యాల్, ఏప్రిల్ 09(విజన్ ఆంధ్ర ): దుద్యాల మండల పరిధిలోని చిలుమూరు మైల్వర్ గ్రామ పరిధిలోని మామిడికుంట ఆంజనేయస్వామి దేవస్థానం లో శనివారం హనుమాన్ చాలీసా 15వ వారం నిర్వహించడం జరిగింది మైలవరం గ్రామ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు అక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ప్రతి గ్రామంలో ప్రతి శనివారం ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలోని గ్రామములోని యువకులు పెద్దలు భజన భక్తులు పాల్గొనడం జరిగింది

## హుస్నాబాద్ ఐకాన్ విద్యార్థికి పాలిసెట్ లో 163వ ర్యాంక్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని మన ఐకాన్ అకాడమీ హుస్నాబాద్. విద్యార్థి ఈ సంవత్సరం వెలువడిన పాలీసెట్ ఫలితాలలో గుళ్ళ. రామణ్ అనే విద్యార్థి కి స్టేట్ 163 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా ఐకాన్ డైరెక్టర్ బి. మహేందర్ మాట్లాడుతూ మా యొక్క హుస్నాబాద్ ఐకాన్ అకాడమీలో ఉన్నతమైన చదువుతోపాటు పాలిసెట్ విద్యార్థులకు మంచి నాణ్యమైన కోచింగ్ ఇస్తున్నామన్నారు.మా సంస్థ ద్వారా కోచింగ్ తీసుకున్న గుళ్ళ రామణ్ రాష్ట్ర స్థాయిలో 163వ ర్యాంక్ రావడం సంతోషకరమన్నారు. సంస్థ తరపున డైరెక్టర్ అధ్యాపకులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు పత్రాలు పట్టించు కోరా ?

బాల్కొండ విజన్ ఆంధ్ర మే 23 : తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు ఇన్నయ్య రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి తెలంగాణ ఉద్యమ కారులుగా గుర్తింపు పత్రాలు జారీ చేసారని పత్రాలు పొందిన వారిని తెలంగాణ ఉద్యమ కారులుగా గుర్తించాలని నిజామాబాదు జిల్లా ఉద్యమ కారుల సంక్షేమ సంఘం మరియు జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగరావు శనివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు.

### 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఇది ఇలా ఉండగా తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కె. సి. ఆర్. ఉద్యమ కారులతో పాటు ప్రజల్ని మోసం చేశారని, అలాగే గత బి. ఆర్.ఎస్. ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ కారులను గుర్తించ లేదని తద్వారా చాలా మంది ఉద్యమకారులకు ఆరోగ్య సమస్యలు వచ్చి ఎలాంటి పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నారని,ఇలా బి. ఆర్. ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యమ కారులు తీవ్రంగా నష్టపోయారని ఇలాంటి ఉద్యమ కారులందర్నీ ప్రభుత్వం గుర్తించి ఆరోగ్య భీమా,తో పాటు నెలకు 10 వేల పెన్షన్ తో పాటు 250 గజాల స్థలంతో పాటు ఉద్యమకారులకు వర్తింప జేయాలనీ,ఈ సందర్భం గా బ్రహ్మ రౌతు నర్సింగరావు వివరిస్తూ తెలంగాణ ఉద్యమం లో జైలుకు వెళ్లిన వారు, జైలుకు వెళ్ళని వారు,తెలంగాణ ఉద్య మంలో నిరుద్యోగ వ్యాయమ ఉపాధ్యా యులు తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో రోడ్ల పై కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ఆడి ఉద్యమంలో పాల్గొ న్నారని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ని వివిధ వృత్తుల వారైనా నిర్మల్ కొయ్య బొమ్మలు, నకాష్ కులం, కమ్మరి, కుమ్మరి, మగ్గం చేసి పద్మ శాలి, స్వర్ణ కారులు మరియు ఇతర కులాలాల వారు తమ పని ముట్లతో రోడ్ల పై పనులు చేస్తూ నిరసన వ్యక్తం చేసిన వారు కూడా ఉన్నారని, ఉద్యమంలో పాల్గొన్న వారిని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ల్లో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చాలని నర్సింగ్ రావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసిన వారిలో నిజామాబాదు జిల్లా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వి. సత్యగౌడ్, నరేష్, శ్రీజ,తదితరులు ఉన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ మను చౌదరి

**అర్హులైన లబ్ధిదారులకు**

**ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: జిల్లా కలెక్టర్ మను చౌదరి,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 22, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజా సంక్షేమంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు నేరుగా, పారదర్శకంగా అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముందుకెళ్లడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

శుక్రవారం శామీర్ పేట్ మండలంలోని అంతాయిపల్లిలో గల ఎస్ ఎన్ ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్ద పీట వేస్తుందన్నారు.మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధే ముఖ్య ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఆలోచన విధానంతో పథకాలు రూపొందించి అమలు పరుస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు సాధిస్తున్న విజయాలను వివరించారు. కుటీర పరిశ్రమలుగా మొదలై హైదరాబాద్ శిల్పారామంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకుని లాభాలు ఆర్జించే స్థాయికి ఎదిగారని అన్నారు. పేదరికం, నిరుద్యోగం వంటి అవరోధాలను అధిగమిస్తూ అన్నిరంగాల్లో మహిళలు ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి నిర్వహించడం, గానుగ నూనె తయారీ, సబ్బులు తయారీ, చిరుధాన్యాలు, పండ్ల, కూరగాయల సాగు, అనేక రకాలైన చేతి వృత్తుల్లో మహిళలు రాణించడంపట్ల కలెక్టర్ హర్షం



వ్యక్తం చేశారు.

మరోవైపు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, ధాన్యం కొనుగోలు వరకు రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ మొదటి విడత పూర్తి చేసుకుని, రెండవ విడత వైపు అడుగులేస్తోందన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు,మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్, మహిళా శక్తి -- బ్యాంక్ లింకేజ్, వడ్డీలేని రుణాలు,కొత్త రేషన్ కార్డులు వంటి ప్రస్తుతం పథకాలే కాకుండా రాబోయే రోజులలో అల్పాహార పథకం (రాగి జావ/పాలు), కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజనం, వికలాంగ విద్యార్థులకు వాహనాలు, పంటల మార్పిడి, సేంద్రీయ వ్యవసాయం వంటి పథకాల ద్వారా అర్హులకు లబ్ది చేకూర్చుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించారు.

అనంతరం వివిధ శాఖలచ అధికారులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరింగా తెలియజేసారు. మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున ఎకనామిక్ రిహాబిలిటేషన్ స్కీమ్ కింద 24 లక్షల 75 వేల చెక్కును ట్రాన్స్ జెండర్స్ కు అందజేసారు. ముందుగా గృహా నిర్మాణ సంస్థ, సివిల్ సప్లై, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఉద్యాన, మెడికల్, ఆర్టీసీ, స్వయం సహాక బృందాల వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు.ఈ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డీఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్ ఆలియాబాదు, ముడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్స్, జిల్లా మార్కెటింగ్, గ్రంథాలయ కమిటీల చైర్మన్ లు నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి హాజరయ్యారు.ఈ జిల్లా స్థాయి కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతి, ఆర్డీఓలు రాజేష్ కుమార్, శ్యాంప్రకాష్ ఆలియాబాదు, ముడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపల్ చైర్ పర్సన్స్, జిల్లా మార్కెటింగ్, గ్రంథాలయ కమిటీల చైర్మన్ లు నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఐ కమిటి సభ్యులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి హాజరయ్యారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
## మెరుగైన సాగు పద్ధతులపై అవగాహన

దౌల్తాబాద్,మే 23(విజన్ ఆంధ్ర):రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శనివారం ముబారస్పూర్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యవసాయ శాఖ సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త హెడ్ డా.జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ రైతులు పంటలలో అవసరానికి మించి యూరియా వాడకాన్ని తగ్గించాలని సూచించారు.నేల సారాన్ని కాపాడేందుకు నేల సంరక్షణ చర్యలు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని అన్నారు. అలాగే వివిధ పంటల్లో సాగునీటిని ఆదా చేసే పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు. అనంతరం టీచింగ్ అసిస్టెంట్ ఎస్.సురేందర్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో ధృవీకరించిన విత్తనాలనే ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరి సాగులో ఖచీవీ-1638, ధ్రీ-5204, ఔ+ూ-44, ఔ+ూ-962, =చీ=-15048 వంటి సన్నరకాలపై



అవగాహన కల్పించారు. అలాగే వివిధ పంటలకు వ్యవసాయ శాఖ సిఫారసు మేరకే యూరియా వాడాలని తెలిపారు.

మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం రైతుల బాధ్యత అని అన్నారు. మట్టి పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, శాస్త్రవేత్తలు అందిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని దిగుబడులు పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష,ముబారస్పూర్ గ్రామ సర్పంచ్ విజయ, అహ్మద్‌నగర్ గ్రామ సర్పంచ్ షేక్ అలీ తదితరులున్నారు.



## బోధన్ గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్ అంతిరెడ్డి...

బోధన్, మే 23(విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతి రెడ్డి రాజి రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా ఆయన నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకులతో ముఖాముఖి మాట్లాడి, వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని పుస్తకాల నిల్వ, రిజిస్టర్లు, పరిశుభ్రతను ఆయన నిశితంగా పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా నిత్యం చదువుకోవడానికి వచ్చే పాఠకుల సౌకర్యాన్ని గమనంలో ఉంచుకుని, పుస్తక విభాగంలో (రీడింగ్ రూమ్) వెంటనే ఒక కూలర్‌ను ఏర్పాటు చేయాలని చైర్మన్ అక్కడి ఇన్చార్జి గ్రంథ పాలకులని ఆదేశించారు. పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పాఠకులు ఉన్నారు. చైర్మన్ తక్షణ స్పందన పట్ల గ్రంథాలయ పాఠకులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన సత్రానికి రూ. లక్ష విరాళం

మల్యాల, మే 23 (విజన్ ఆంధ్ర):జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ముత్యంపేట అంజన్న సన్నిధిలో శనివారం ఒక భక్తుడు భారీ విరాళం అందజేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన ప్రముఖ దంపతులు ఉప్పు కిరణ్ - శ్రీలత లు కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించే నిత్యాన్నదాన సత్రం నిమిత్తము తమ వంతు సహాయంగా రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) నగదును ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు.?ఈ మేరకు ఆలయ అధికారులు విరాళాధాతకు అధికారిక రసీదును అందజేశారు. అనంతరం ఆలయ ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ దంపతులకు స్వామి వారి శేష వస్త్రం కప్పి, వేదాశీర్వచనాలతో లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అంజన్న సన్నిధిలో భక్తుల ఆకలి తీర్చే అన్నదాన కార్యక్రమానికి విరాళం అందించడం తమకు ఎంతో తృప్తిని ఇచ్చిందని ఉప్పు కిరణ్ - శ్రీలత దంపతులు ఈ సందర్భంగా తెలిపారు.

# కార్మికుల కనీస వేతనాల పెంపు చారిత్రాత్మకం

### - ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

గజ్వేల్, 23 మే 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శనివారం సంబరాలు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్ష రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దశాబ్దాలుగా నలిగిపోతున్న కార్మిక లోకానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచింది. ఏకంగా 1.11 కోట్ల మంది కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుంది. ఈ పెంచిన వేతనాలు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి రానుండటం శుభపరిణామం అన్నారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి



ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మిక పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, సారిక శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్న పంట కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపడతాం

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ :మే 23:విజన్ ఆంధ్ర : జొన్న పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపడుతామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.

శనివారం బైంసా పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో, జొన్న పంట కొనుగోలు ప్రక్రియపై, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జొన్న, మొక్కజొన్న పంట కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి చేస్తామని అన్నారు. పంట అమ్మకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని వివరించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు,



పూర్తి చేసిన మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ, ఇంకా కొనుగోలు చేయాల్సిన మొక్కజొన్న పంట వివరాలను వివరించారు. ఎక్కడ కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. సరిపడినంత మంది హమాలీలు, లారీల ద్వారా కొనుగోలు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పంటల అమ్మకంలో రైతులకు ఇబ్బందులు కలగకూడదని అన్నారు. పంట కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన పంటల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరిపడినన్ని లారీలు, హమాలీలతో ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములకు తరలిస్తూ ఉండాలన్నారు. అధికారులు అంతా క్షేత్రస్థాయిలో పంటల కొనుగోలు విషయంలో పర్యవేక్షణ ఉంచాలని తెలిపారు. భైంసా డివిజన్ మండలాల వారిగా పంటల కొనుగోలు వివరాలను తహసిల్దార్ లను అడిగి తెలుసుకున్నారు.

## వడ దెబ్బతో రైతు పొలంలో మృతి



మంగపేట మే 23 (విజన్ ఆంధ్ర) : మండలంలో వడ దెబ్బతో రైతు మృతి సంఘటన స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని రామచంద్రునిపేట (సంఘంపెల్లి) గ్రామానికి చెందిన ఊటుకూరి సోమిరెడ్డి (78) నిన్న శుక్రవారం పూరేడిపల్లి శివారులో తన పొలం వద్దకు వెళ్లిన వ్యక్తి సాయంత్రం ఇంటికి రాలేదు కుటుంబ సభ్యులు అరా తీసేలోపు శనివారం పూరేడుపల్లి గ్రామ నివాసి ఉదయం ఆవులను ఎడ్లను తోలుకొని వెళ్తుంటే సోమిరెడ్డి పొలం వద్దా శవంగా కనిపించగానే గ్రామ ప్రజలకు సమాచారం అందించారు సోమిరెడ్డి కి భార్య కుమారుడు కూతురు ఉన్నారు సోమిరెడ్డి కుమారుడు రవీందర్ రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీస్ శాఖ దర్యాప్తు చేస్తున్నారు.

## వైభవంగా జరిగిన స్వర్ణ గిరి శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

భువనగిరి మే 23(విజన్ ఆంధ్ర): ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.



## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి మే 23,(విజన్ ఆంధ్ర ప్రతినిధి)

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టీబీఎస్పీ) నూతన చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ బసవరాజు శ్రీనివాస్ రావుని, శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ అధ్యక్షతన సంఘ కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, సింహాచలం శ్రీధరాచార్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం బ్రాహ్మణ సమాజ సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలతో కూడిన "అభినందన పూర్వక వినతి పత్రం"ను అందజేశారు. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న వి. వో.ఇ.ఎస్, బెస్ట్ తదితర పథకాల బకాయిల విడుదల, పేద బ్రాహ్మణ కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్, బ్రాహ్మణ భవనాల నిర్మాణం, వేద పాఠశాలలకు సహాయం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, అర్చకులకు జీవన భృతి, వృద్ధ వేద పండితులకు ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు విద్యా సహకారం మరియు పేద, మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాల సొంతింటి కల సాకారం వంటి అంశాలను వినతి పత్రంలో ప్రస్తావించారు. ఈ విషయాలపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు.



ఈ అంశాలపై చైర్మన్ శ్రీ బసవరాజు శ్రీనివాస్ రావు సానుకూలంగా స్పందిస్తూ, బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్, సంఘ కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులు సీనియర్ జర్నలిస్ట్ సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘం కార్యదర్శి సింహాచలం శ్రీధరాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతన్నలు.. సుల్తాన్‌పూర్ టు చౌటకూర్ భారీ బైక్ ర్యాలీ!

చౌటకూర్ మే 23 ( విజన్ ఆంధ్ర ) :- మండలం సుల్తాన్ పూర్ నుండి చౌటకూర్ మండల తహశీల్దార్ కార్యాలయం వరకు రైతుల బైక్ ర్యాలీ .... పాదయాత్ర. భారీగా పాదయాత్రలో పాల్గొన్న రైతన్నలు.. మద్దతు తెలిపిన రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి బిజెపి బిఆర్ఎస్ నేతలు డిమాండ్స్.. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి రైతులు పండించిన పంటలు వెంటనే కొనుగోలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. వడ్ల కొనుగోలులో బాధ్యత వహిస్తూ మంత్రి దామోదర రాజనర్సింహ అసమర్థ మంత్రులు రాజీనామా చేయాలి.. మండల కార్యాలయంలో అందుబాటులో లేని తహశీల్దార్..ఖాళీ కుర్చీకి వినతిపత్రం అందజేత. సకాలంలో ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలి.. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎరువులను సబ్సిడీ కూడా ప్రకటించాలి. పెరిగిన జిలుగులు పెద్ద జనులు ధరలు



తగ్గించాలి.పంటలు వేయకముందే ఇస్తానన్న 15వేల రైతు బంధు ఇవ్వాలి. రైతు బీమాలో జాప్యం తగ్గించి 15 రోజుల లోపు రైతు నామిని ఖాతాలో జమచేయాలి.

## మంచినీళ్ల బండ మహిళ కేసును 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

**-నిందితురాలి అరెస్ట్, జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

**- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 23 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్ళ బండ గ్రామంలో కలకలం రేపిన బోయిని రాజ్యలక్ష్మి ఏ రాజవ్వ హత్య ఉదంతం దొంగతనం కాదు, కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్యే చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.కేసు వివరాలను తెలియచేస్తు మంచినీళ్ళ బండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య (52) వ్యవసాయంతో పాటు హమాలీ పని చేస్తుంటాడు. ఇతనికి ఇద్దరు భార్యలని,పెద్ద భార్య రాజ్యలక్ష్మి, చిన్న భార్య బోయిని రాధ. ముగ్గురూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారన్నారు. ఈ నెల 21వ తేదిన కనకయ్య హమాలీ పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్ళాడని,రాత్రి సుమారు తొమ్మిది గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి, మెడలోని మూడున్నర తులాల బంగారు పుస్తెల త్రాడును ఎత్తుకెళ్ళినట్లు కనకయ్యకు సమాచారం అందిందన్నారు.

బాధితురాలిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణలో తేలిన అసలు నిజం సిద్దిపేట సిపి వెల్లడించారు.కేసు నమోదు చేసుకున్న అక్కన్నపేట పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారని దొంగతనం జరిగినట్లుగా సృష్టించిన సీన్‌పై అనుమానం రావడంతో విచారించగా, అసలు నిజం బయటపడిందన్నారు.

కుటుంబ గొడవల నేపథ్యంలో కనక్కయ్య పెద్ద భార్య యొక్క పెంతనం ఎక్కువ కావడం ప్రతి దానికి చిన్న భార్యను అనుమానం వ్యక్తం చేస్తూ తిడుతుండేదని, దింతో ఈ నెల 21వ తేదీ రాత్రి ప్రాంతంలో పెద్ద భార్య చిన్న భార్యతో గొడవ పెట్టుకున్నదన్నారు.రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో, రాధతో ఊరికెనే లొల్లిపెట్టుకుందని ఇంట్లో ఉన్న కర్రతో రాజ్యలక్ష్మి తలపైన ,చిన్న భార్య బోయిని రాధనే పెద్ద భార్య రాజ్యలక్ష్మిని తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు తేలిందన్నారు.తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, జిల్లాలో దొంగలు పడుతున్నారనే విషయాన్ని ఆసరాగా తీసుకుని, తానే మెడలోని బంగారాన్ని తీసివేసి ఒక దగ్గర భద్ర పరిచి, కదలికలు లేకుండా పడి ఉన్న రాజ్యలక్ష్మి చూసి చనిపోయింది అనుకొని, ఇంటి ముందుకు వెళ్ళి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్య చేసినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించిందన్నారు.

పోలీసులు నిందితురాలు బోయిని రాధను అరెస్ట్ చేసి, జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

నకిలీ ఫిర్యాదులు ఇస్తే కఠిన చర్యలు: సీపీ రష్మీ పెరుమాళ్ హెచ్చరిక

ఈ సందర్భంగా సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, కేవలం 24 గంటలో వ్యవధిలోనే ఈ కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితురాలిని పట్టుకున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసులన్నింటినీ పోలీసులు విజయవంతంగా ఛేదించారని పేర్కొన్నారు. "సమాజంలో నేరాలను అడ్డుకోవడానికి, సొంత రక్షణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఫేక్ (నకిలీ) కంప్లైంట్లు ఇస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు.

సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్

ప్రజలకు సూచనలు చేశారు.

రాత్రి వేళల్లో ప్రజలు ఇళ్ళకు ఆరుబయట పడుకోవద్దనీ సూచించారు,ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళకు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని గ్రామాల్లోనూ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని,భద్రత కోసం సోలార్ లైట్లు వేయించుకోవాలని, ఇంటికి కాపలాగా కుక్కలను పెంచుకుంటే మంచిదని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట అదనపు సిపి హుస్నాబాద్ ఏసిపి సదానందం సీఐ శ్రీనివాస్ అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ జిల్లా పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బద్రినాయక్



జన్నారం, మే 23 (విజన్ ఆంధ్ర) : బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జన్నారం మండల లవాసి అజ్మీరా బద్రినాయక్ నియామితులయ్యారు. శనివారంరోజున బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రరావు చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బద్రి నా యక్ మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నైన ప్పటికి నామీద నమ్మకంతో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించడం సంతో షంగా వుందని దానికి కారణమైన బిజెపి రాష్ట్ర అ ధిష్టానానికి అదేవిధంగా ఎంపీ గేడం నగేష్ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రఘునాథ్ రావు, నిర్మల్ జిల్లా అధ్య క్షుడు రితీష్ రాథోడ్,మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథో డ్ లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలు పుతున్నానని పార్టీ బలోపేతం కొరకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## వడదెబ్బతో బర్రెల కాపరి వెంకటేష్ మృతి



బెల్లంపల్లి మే 23 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలంలోని పెద్దపనపల్లి గ్రామానికి చెందిన పోలగాని వెంకటేష్ (38) వడదెబ్బతో మృతిచెందాడు. బర్రెలను మేపుతూ జీవనం సాగించే వెంకటేష్ ఈ నెల 22న ఉదయం బర్రెలను కాయడానికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. అనంతరం అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వెంకటేష్ మృతిచెందగా, వడదెబ్బ కారణంగానే మరణించినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలీసెట్ హెల్ప్ లైన్ సెంటర్

కాటారం, మే 23 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలీసెట్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సహాయక కేంద్రం ద్వారా పాలీసెట్ పరీక్షరాసే విద్యార్థిని, విద్యార్థుల ధృవపత్రాల పరిశీలన, కౌన్సిలింగ్ కాటారంలోనే చేసుకోవచ్చని, విద్యార్థులు దూర ప్రాంతాలైన వరంగల్, భూపాలపల్లి, కరీంనగర్ వెళ్ళకుండా విద్యార్థుల సౌలభ్యం కోసం ఇక్కడే సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. పాలీసెట్ షెడ్యూల్ తొలి విడత కౌన్సిలింగ్ లో ధృవపత్రాల పరిశీలన ఈ నెల 29 నుండి వచ్చే నెల 1 వరకు జరుగుతుందని తెలిపారు.

# వెంకట్ కు బెస్ట్ బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు



జన్నారం, మే 23 (విజన్ ఆంధ్ర) : డాక్టర్ వెంకట్ కు బెస్ట్ బయోడైవర్సిటీ కన్జర్వర్ అవార్డు దక్కింది. తె లంగాణలో జీవ వైవిధ్య పరిరక్షణ వన్యప్రాణి డా క్యుమెంటేషన్, పర్యావరణ అవగాహన రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గాను జన్నారం మండలానికి చెందిన డాక్టర్ ఎనగందుల వెంకట్ బెస్ట్ బయోడైవ ర్సిటీ కన్జర్వర్ అవార్డుకు ఎంపికయ్యారు. అంతర్జా తీయ జీవవైవి ధ్య దినోత్సవాన్ని పురస్కరించుకు ని శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర బయోడైవ ర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బిర్లా సై న్స్ సెంటర్లో నిర్వ హించిన కార్యక్రమంలో తెలంగా ణ రాష్ట్ర అటవీశాఖ కార్యదర్శి నదీమ్, జీహెచ్ఎం సీ కమిషనర్ కర్ణన్, రాష్ట్ర జీవవైవిధ్య మండలి చై ర్మన్ కట్రాడే ల చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు. ఈ సందర్భంగా జన్నారం ఎఫ్‌డీవో రా మ్మోహన్ తోపాటు పలువురు అటవిశాఖ అధికా రులు, వెంకట్‌ను అభినందిచారు. ఈ కార్యక్రమం లో పలువురు అటవీశాఖ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బస్టాండ్ నుండి బస్సుల సమయం పాలన వివరములు వెల్లడి

### సరస్వతీ పుష్కరాలు కాళేశ్వరానికి ఉదయం బస్సులు నడిపిస్తున్నాము ఆర్టీసీ డిఎం ఎన్. వెంకన్న

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 23 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బస్టాండ్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్లి బస్సుల సమయపాలన వివరణలను హుస్నాబాద్ ఆర్టీసీ డిఎం ఎన్.వెంకన్న వివరించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రయాణికులకు ,హుస్నాబాద్ బస్ స్టేషన్ నుండి వివిధ ప్రాంతాలకు వెళ్ళు బస్సుల టైమింగ్స్ వివరాలు, రూట్ల వివరాల కోసం హుస్నాబాద్ బస్టాండ్ నందు ప్రత్యేక మొబైల్ నెంబర్ ఏర్పాటు చేయనైనదని,ఈ మొబైల్ నెంబర్:73828 52772 ఈ మొబైల్ నంబర్ ఉదయం ఐదు గంటల గంటల నుండి సాయంత్రం తొమ్మిదిన్నర గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.హుస్నాబాద్ నుండి అన్ని ప్రాంతాలకు బస్సులు నడుపుతున్నామన్నారు. సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వరకు హుస్నాబాద్ బస్టాండ్ నుండి ఉదయం పూట బస్సులు నడుస్తున్నాయని ప్రయాణికుల రద్దీని బట్టి మధ్యాహ్నం కూడా బస్సులు అందుబాటులో ఉంటాయని డిఎం వెంకన్న తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.

## ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సమైక్య మహిళా భవనాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి మే 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తై ప్రారంభానికి సిద్ధంగా ఉన్న జ్యోతి గ్రామ సమైక్య మహిళా భవనాన్ని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరిశీలించారు. తక్కువ సమయంలోనే నాణ్యతతో భవన నిర్మాణాన్ని పూర్తి చేసిన సర్పంచ్ సింగతి రాజేష్‌తో పాటు పాలకవర్గ సభ్యులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేయాలని దుర్గం చిన్నయ్య సూచించారు. కార్యక్రమంలో బట్వాన్‌పల్లి సర్పంచ్ రాజేష్, వార్డు సభ్యులు వెంకటరమణ, అంకులు, సోము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు గణేష్



గౌడ్, అశోక్ గౌడ్, మల్లేష్, శేఖర్, కాశీరాం, ధనుంజయ్, వినోద్, హరికృష్ణ, రంజిత్, శంకర్, రాజశేఖర్‌తో పాటు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు

# ఆమనగల్లులో ప్రథమ బహుమతి కైవసం - అభినందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

గరిడేపల్లి, మార్చి05 విజన్ ఆంధ్ర :ఉమ్మడి జిల్లా స్థాయి డప్పుల పోటీల్లో 'సతీష్ మ్యూజిక్ అకాడమీ' ప్రభంజనం

ఆమనగల్లులో ప్రథమ బహుమతి కైవసం.. అభినందించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం, వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి డప్పుల పోటీల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం ప్రథమ బహుమతిని సాధించింది. తమ అద్భుతమైన డప్పు వాయిద్య ప్రదర్శనతో ప్రేక్షకులను, నిర్ణేతలను మంత్రముగ్ధులను చేసి అగ్రస్థానంలో నిలిచారు.

ఘనంగా బహుమతి ప్రధానం:

పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం బహుమతిని అందుకుంది.

ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి (లేదా శంకర్ నాయక్), గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ తదితరులు హాజరై కళాకారుల ప్రతిభను కొనియాడారు. వెల్లువెత్తిన అభినందనలు:

గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ డప్పుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందాన్ని స్థానిక కవులు, కళాకారులు మరియు రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్కృతికి ప్రతీకలైన జానపద కళలను సతీష్ మ్యూజిక్ అకాడమీ సజీవంగా ఉంచుతోందని పలువురు ప్రశంసించారు.

సూచన: ి మీ దగ్గర బహుమతి తీసుకుంటున్న ఫోటో లేదా టీమ్ ఫోటో ఉంటే తప్పకుండా వార్తతో పాటు జత చేయండి.

ి వార్తలో మీరు “శంకర్ నాయక్” అని పేర్కొన్నారు, ఒకవేళ వారు ఎమ్మెల్సీ అయితే అలాగే ఉంచండి (సాధారణంగా ఆ ప్రాంతానికి ఎమ్మెల్సీలు వేరే ఉంటారు, ఒకసారి పేరు సరిచూసుకోండి).

మరేదైనా సమాచారం చేర్చాలా?

ప్రథమ బహుమతిని సాధించింది. తమ అద్భుతమైన డప్పు వాయిద్య ప్రదర్శనతో ప్రేక్షకులను, నిర్ణేతలను మంత్రముగ్ధులను చేసి అగ్రస్థానంలో నిలిచారు.

ఘనంగా బహుమతి ప్రధానం:

పోటీల అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వల్లంపట్ల విద్యాసాగర్ రావు మరియు కమిటీ సభ్యుల చేతుల మీదుగా సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం బహుమతిని అందుకుంది.

ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి (లేదా శంకర్ నాయక్), గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్ తదితరులు హాజరై కళాకారుల ప్రతిభను కొనియాడారు.

వెల్లువెత్తిన అభినందనలు:

గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ డప్పుల పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందాన్ని స్థానిక కవులు, కళాకారులు మరియు రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. మన సంస్కృతికి ప్రతీకలైన జానపద కళలను సతీష్ మ్యూజిక్ అకాడమీ సజీవంగా ఉంచుతోందని పలువురు ప్రశంసించారు

## గ్రామ భద్రతకు పెద్ద తోడు..

-సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.2 లక్షల విరాళం



**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ఉదార విరాళం..**

**-తిమ్మాయిపల్లి అభివృద్ధికి బెజగం రవీంద్ర ప్రసాద్ చేయూత**

నంగునూరు, మే 23, విజన్ ఆంధ్ర : నంగునూరు మండలం తిమ్మాయిపల్లి , మధిర గ్రామం భాషయి గూడెం గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అభ్యర్థన మేరకు తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన బెజగం నర్మద రవీంద్ర ప్రసాద్ , శనివారం రోజు 2 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన బెజగాం నర్మదా రవీంద్ర ప్రసాద్ కి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి , చల్లారం రమేష్ రెడ్డి, జింకల కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ బంధం మరువని మిత్రులు..

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నంగునూర్ 23 విజన్ ఆంధ్ర గత వారం రోజుల క్రితం రాంపూర్ గ్రామానికి చెందిన గోపి హార్ట్ ఎటాక్ తో మరణించడు విషయం తెలుసుకున్న అతని క్లాస్ మెంట్స్ తల కొంత పోగుచేసి 34 వేల ఆర్థిక సహాయం గోపి కుటుంబానికి అందజేశారు గోపీకి భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ కార్యక్రమంలో అతని క్లాస్మేన్స్ రేపాక రవీందర్ రెడ్డి రంగు రమేశ్ చామంతుల కనకరాజు లింగం బస్వారాజు రాములు గంగుల రవి తాళ్లపల్లి శ్రీనివాస్ గోక రాంరెడ్డి కృష్ణమూర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్**

బెల్లంపల్లి, మే 23 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి నియోజకవర్గంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎండల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు ఒక్క కేంద్రాన్నీ సందర్శించలేదని, రైతులతో మాట్లాడిన దాఖలాలు కూడా లేవని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ విమర్శించారు.

రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడిన చరిత్ర లేదని పేర్కొన్నారు. వడ్లు కొనుగోలు చేయాలనీ ఎండలో రైతులు ఇబ్బందులు పడుతుంటే వారికీ



అండగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు, రైతులకు తగిన న్యాయం జరిగే వరకు భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని కోడి రమేష్ స్పష్టం చేశారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**- వట్ పల్లి ఏయంసి చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి**

**- ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు.**

**- దళారులను నమ్మి మోసపోవద్దు**

**- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి**



అందోల్ /సంగారెడ్డి మే 23(విజన్ ఆంధ్ర ) :వట్ పల్లి మండలంలోని మర్వెల్లి గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా సహకార పరపతి సంఘం లి డీసీఎంఎస్ ద్వారా మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో శివ పార్వతి ఫంక్షన్ హాల్ లో వట్ పల్లి

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి శనివారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని, ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగ వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు మాట్లాడుతూ మండలంలో రెండు చోట్ల ప్రారంభించబడుతున్న జొన్నల కొనుగోలు కేంద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు, రైతుల సంక్షేమానికి కట్టుబడి రైతు ప్రయోజనాల కోసం కృషి చేయడంతో పాటు జొన్నల కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మరొక్క కేంద్రము దేవునూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి రైతు వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంట అమ్మకాలకు సంబంధించిన దృవపత్రాలను వెంటబెట్టుకొని సంబంధిత అధికారుల వద్ద టోకెన్లు తీసుకోవాలన్నారు. ఒక్క ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున తీసుకోవడం జరుగుతుందన్నారు క్వింటలకు 6,669/- రూపాయలను ప్రభుత్వం మదత్తు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు నేరుగా అధికారులను సంప్రదించి తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జంగేశ్వర్,వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరావు, ఏయంసి డైరెక్టర్ దిగంబర్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు విశ్వాస్,లింగారెడ్డి, రవీందర్,మాజీ సర్పంచ్ శివశరణ్, సాయి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికులకు బీమా సౌకర్యం కల్పించాలి

## -కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే 23, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ వారు ఇందిరాపార్క్.. ధర్నా చౌక్ వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి భవన నిర్మాణంలోనూ సెంట్రింగ్ కార్మికుల కష్టం ఎంతో విలువైనదని,నిర్మాణ దశలో వారికి ఏదైనా అపాయం జరిగిన వారి కుటుంబానికి భరోసా ఇచ్చేలా బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని,అలాగే నిర్మాణ సామాగ్రిని ఎవరైనా దొంగిలించిన ఎడల ఎవరూ కొనకూడదన్న గట్టి నిబంధనలు ప్రభుత్వం తీసుకురావాలని,వారికి కూడా గుర్తింపు కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయమై బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ,అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి, తీసుకెళ్లి వారి సమస్యలను తెలియ




పరుస్తామని అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తామని తెలిపారు. ప్రభుత్వం వీరి యొక్క ఆవేదన అర్థం చేసుకొని వారికి తగిన న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించారు.

# సాటాపూర్ పశువుల అంగడి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ..

బోధన్, మే 23(విజన్ ఆంధ్ర) : బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతి భద్రతలు పరిరక్షించేందుకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య బోధన్ డివిజన్ ఎడపల్లి మండలంలోని సాటాపూర్ పశువుల సంత ను ఆకస్మికంగా సందర్శించారు. పశువుల క్రయ విక్రయాల గురించి సాటాపూర్ గ్రామ పంచాయతీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన వెటర్నరీ డాక్టర్ల చెకింగ్ పాయింట్‌ను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెటర్నరీ ఆఫీసర్ లు ఇస్తున్న సర్టిఫికేట్ ల గురించి అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పశువుల రవాణా, విక్రయాలు బలి కోసం తీసుకువస్తున్న జంతువులకు సంబంధించిన ఆరోగ్య ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అనే అంశాలపై కమిషనర్ సమగ్రంగా పరిశీలించారు. వెటర్నరీ అధికారులు ప్రతి జంతువుకు వైద్య పరీక్షలు నిర్వహించి , ఆరోగ్య ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. అలాగే అక్రమ రవాణా, అనారోగ్య పశువుల విక్రయాలు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెకింగ్ పాయింట్ల వద్ద పోలీసులు, వెటర్నరీ సిబ్బంది



పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలు శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీస్ శాఖ అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని కమిషనర్ పేర్కొన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట బోధన్ ఏసీపి శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ , జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రోహిత్ రెడ్డి , మండల వెటర్నరీ డాక్టర్ విట్టల్ డా ప్రమోద్, ఏడ్పుల్లి, డా. నరేందర్ నవీపేట్ డా.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరిగడ్డికి పెట్టిన నిప్పు అంటుకొని పామాయిల్ దగ్ధం



ఏన్కూరు, మే 23(విజన్ ఆంధ్ర): మండల కేంద్రమైన ఏన్కూరులో గుర్తుతెలియని వ్యక్తులు వరిగడ్డికి నిప్పు పెట్టడంతో దగ్గరలో ఉన్న పామాయిల్ మొక్కలకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. ఏన్కూరుకి చెందిన రైతు మేడా శ్రీనివాసరావు రేపల్లెవాడ రోడ్డులో గల తమ పొలంలో పామాయిల్ తోట వేశాడు. పామాయిల్ చుట్టూ ఫెన్సింగ్ అమర్చాడు. పామాయిల్ చుట్టూ పక్కల వరి పొలాలు కోశారు. వరి పొలాల్లో గడ్డికి గుర్తు తెలియని వ్యక్తి నిప్పు అంటించడంతో వరిగడ్డి కాలుకుంటూ వచ్చి పామాయిల్ మొక్కలకు అంటుకుంది. పామాయిల్ మొక్కలతోపాటు ఫెన్సింగ్ తీగ కాలిపోయింది. పామాయిల్ కు మంచి రేటు ఉండటంతో నెలకి రెండుసార్లు కటింగ్ వస్తుందని రైతు తెలిపారు. సుమారు మూడు సంవత్సరాలు పామాయిల్ తోట కావడంతో మంచి కాపు కాస్తుందని 20 పామాయిల్ మొక్కలు కాలిపోవడంతో చాలా వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు రైతు మేడ శ్రీనివాసరావు దంపతులు తెలిపారు.

# పారిశ్రామికసంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



విజన్ ఆంధ్ర హత్నూర : పారిశ్రామిక సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. కార్మికుల దినసరి వేతనాలు పెంచడానికి హర్షిస్తూ శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని గుండ్ల మాచనూర్ పారిశ్రామికవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మికుల తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ గత బియర్ఎస్ ప్రభుత్వం కార్మికుల గురించి శ్రామిక సంక్షేమాన్ని మరిచి దోపిడీకి ఎగబడ్డదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు శ్రామికుల వేతనాలు పెంచడం పై హర్షం వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యవసరాలకు అనుగుణంగా శ్రామికుల జీతాలు పెరగవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నాలుగు కేటగిరీలుగా కార్మికులజీతాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. పెంచిన జీతాలు కార్మికులకు అందేలా చూడడానికి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అంతకాకుండా పేదవారికి కూడు గుడ్డ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకు అనుగుణంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు జూన్ 2న కొత్త ఆసరా పింఛన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కృష్ణ, దుర్గా రెడ్డిమైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హకీమ్,గుండ్ల మాచనూర్ సర్పంచ్ శ్రీహరి, సర్పంచుల ఫోరంమండల అధ్యక్షులు మణిదీప్, కృష్ణచార్య సందీప్, సర్పంచులు బండమీది రాజు, మమతా శివ, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ యువ నాయకులు ప్రసాద్ భాస్కర్, కృష్ణ, బాలరాజు, వీరేశం, కృష్ణ, నాగేష్, మల్లేష్, ఆంజనేయులు,రంజిత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, శివరాజ్, సిద్ధిక్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి

## - వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య

ఇబ్రహీంపట్నం, మే 23 (విజన్ ఆంధ్ర ): బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య డిమాండ్ చేశారు. శనివారం యాచారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 12న కొత్తపల్లిలో జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీని ఎత్తివేసే కుట్రను కేంద్ర బీజేపీ ప్రభుత్వం మానుకోవాలన్నారు. పేదల పొట్ట కొట్టొద్దన్నారు. పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్ప, మండల కమిటీ సభ్యులు జంగయ్య, రాములు, ఇందిరమ్మ, జంగయ్య, రమేష్, రాములు, సురేష్, రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల సమస్యను వెంటనే పరిష్కరించాలి

## - నిర్లక్ష్యం వహిస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి :

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

చౌటకూర్, మే 23 (విజన్ ఆంధ్ర):– జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న లారీల కొరత సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమై దాదాపు నెల రోజులు గడుస్తున్నప్పటికీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల్లో ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యాల లేమి, లారీల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలు ఏర్పాటు చేసి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని కోరారు.అలాగే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.తాడిపత్రులు, తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలను కల్పించాలని అధికారులను కోరారు. రైతులను అనవసరంగా ఇబ్బందులకు గురిచేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల అనేక గ్రామాల్లో రైతులు ఆరబెట్టుకున్న వరి ధాన్యాన్ని దొంగలు ఎత్తుకెళ్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, దీంతో రైతులు రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రాల వద్ద కాపలా కాస్తూ పడిగాపులు పడుతున్నారని తెలిపారు. పది రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షిస్తున్నా సమస్యలకు పరిష్కారం కనిపించడం లేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, సీఐటీయూ ఏరియా కార్యదర్శి డి.విద్యాసాగర్ విఠల్, నాగభూషణం తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో గత కొంతకాలంగా మంజీరా పైప్‌లైన్‌కు లీకేజీ!

- రోడ్లపై ప్రవహిస్తున్న వేల లీటర్ల త్రాగునీరు
- పట్టించుకోని అధికారులు
- లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో రోజుల తరబడి వృథా.. రహదారిపై నిలిచిన నీటితో నిత్యం ప్రమాదాలు..
- తక్షణమే స్పందించాలని కాలనీవాసుల డిమాండ్!

?జగద్గిరిగుట్ట, మే 23: (విజన్ ఆంధ్ర);జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో తీవ్ర నిర్లక్ష్యం నీడలా వెంటాడుతోంది. లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో, యోగ పాఠశాల కాంపౌండ్ వాల్ పక్కన ఉన్న మంజీరా త్రాగునీటి ప్రధాన పైప్‌లైన్‌కు భారీ లీకేజీ ఏర్పడింది. గత కొన్ని రోజులుగా ఈ లీకేజీ నిరంతరాయంగా కొనసాగుతున్నా, సంబంధిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చెరువును తలపిస్తున్న రహదారులు..

లీకైన మంజీరా నీరు పరశురామ ఆలయం పక్కగా, సీతారామాంజనేయ ఆలయం ముందు గుండా పోలాల బస్తీ రోడ్డు వరకు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రహదారంతా జలమయమై, బురదమయంగా మారింది. నిత్యం వాహనాలతో బిజీగా ఉండే ఈ ప్రాంతం ప్రస్తుతం పూర్తిగా జారుడు స్వభావాన్ని సంతరించుకుంది. వాహనదారుల అవస్థలు.. రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో పాదచారులు నడవడానికి జంకుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు బ్రేకులు వేస్తే స్కిడ్ అయి కిందపడుతున్న ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. నిత్యం రాకపోకలు సాగించే కాలనీవాసులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఒకవైపు చుక్క నీటికి కరవు.. మరోవైపు వేల లీటర్ల వృథా!

?ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగిపోవడంతో నగరంలో త్రాగునీటి ఎద్దడి స్పష్టంగా కనిపిస్తోంది. అనేక బస్తీల్లో ప్రజలు చుక్క నీటి కోసం మైళ్ల దూరం నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో, ఎంతో ప్రతిష్టాత్మకమైన మంజీరా శుద్ధి చేసిన త్రాగునీరు వేల లీటర్ల చొప్పున డ్రైనేజీ పాలు కావడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం

"పైప్‌లైన్ లీకేజీ విషయమై జలమండలి అధికారులకు, స్థానిక సిబ్బందికి పలుమార్లు లిఖితపూర్వకంగా, ఫోన్ల ద్వారా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది" అని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారుల ఈ ఉదాసీన వైఖరి బస్తీ ప్రజల పట్ల వారికున్న బాధ్యతారాహిత్యాన్ని ఎత్తిచూపుతోందని మండిపడుతున్నారు.



ఉద్యమిస్తాం జాగ్రత్త..!

ఇప్పటికైనా జలమండలి ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, యుద్ధప్రాతిపదికన పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారిపై నిలిచిన నీటిని తొలగించి, రవాణా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని, లేనిపక్షంలో కాలనీవాసులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బస్తీ ప్రజలు హెచ్చరించారు.

## శ్రీ ద్రౌపతమ్మ వారి గ్రామోత్సవం

బంగారుపాళ్యం మే 23 విజన్ ఆంధ్ర ప్రతినిధి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం గ్రామంలో గత మూడు రోజుల నుండి శ్రీ ద్రౌపతమ్మ వారి గ్రామోత్సవం అతి వైభవముగా జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో మొదటి రోజు వీధి నాటకాలు ప్రారంభమై రెండవ రోజు గ్రామోత్సవం లో శ్రీ అమ్మవారి విగ్రహం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పుష్ప పల్లకిలో ఊరేగించడం జరిగింది అలాగే బ్యాండ్ మహిళలతోనూ బాణా సంచులు పేలుస్తూ వివిధ రకాల వాయిద్యాలతోనూ ఊరేగించడం విశేషం అలాగే మూడవ రాజు శనివారం వసంతోత్సవంలో గ్రామస్తులు అందరూ పాల్గొని వసంత వేడుకలు జరుపుకోవడం జరిగింది ఈ గ్రామోత్సవ కార్యక్రమానికి భక్తులు విరివిగా పాల్గొని గ్రామస్వామి జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం టీ మిట్టూర్ యూత్ భక్తులకు అన్నప్రసాదం మజ్జిగ పంచడం జరిగింది

# సుల్తాన్పూర్‌లో ఉపాధి హామీ పనుల పరిశీలన

### - మహాత్మా గాంధీ పనికి ఆహార పథకం పనులను ఎంపీడీఓ కే. శంకర్ ఈరోజు పరిశీలించారు

చౌటకూర్ మే 23 ( విజన్ ఆంధ్ర ) మండల పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ పనికి ఆహార పథకం కింద చేపడుతున్న ఫిష్ పాండ్ పనులను ఎంపీడీఓ కే. శంకర్ ఈరోజు పరిశీలించారు. గ్రామంలోని పెద్ద చెరువు సమీపంలో కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, ఉపాధి కూలీలు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం వేళల్లోనే పనులకు హాజరు కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కార్మికులకు ఉపాధి కల్పించడమే కాకుండా, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులను చేపడుతోందన్నారు. పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పనిస్థలంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు



తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి పావని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అలాగే సుల్తాన్పూర్ పనికి ఆహార పథకం కూలీలందరికీ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కూలీలు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి పావని, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## గాలికి ఊడిన బ్యానర్లు..

## దెబ్బతిన్న సాయన్న విగ్రహం మెట్లు



చేవెళ్ల, మే 23 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని శంకర్‌పల్లి చౌరస్తాలో మహనీయుల విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లు గాలికి ఊడిపడి పందుగల సాయన్న విగ్రహంపైకి వెళ్లే మెట్లు విరిగిపోయాయి. దీంతో అక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ఊడిపోయిన బ్యానర్లు తొలగించి, దెబ్బతిన్న మెట్లను మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎడ్మ నరేందర్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, మే 23 (విజన్ ఆంధ్ర ): అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడ్మ నరేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మంచాల మండలం వివిధ గ్రామాల్లో నూతన ఫించన్లకై అర్హులైన వారినుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడ్మ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫించన్లు మంజూరు అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ఇందిరమ్మ పాలనలో ప్రజాప్రాలన సాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం 2 లక్షల నూతన ఫించన్లకు శ్రీకారం చుట్టడం హర్షణీయం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందనీ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచాల సర్పంచ్ ఏర్పుల మానస వినయ్, ఉపసర్పంచ్ లింగం, వార్డు సభ్యులు జంగయ్య, బాబయ్య, పారిజాత కృష్ణ, దూసరి కుమార్ కల్పన, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, సీనియర్ నాయకులు హరికిషన్ రెడ్డి, ప్రేమకర్ రెడ్డి, రాములు, యాదయ్య, నరసింహ, రమేష్, విష్ణుచారి, ఆనంద, శరత్, శ్రీకాంత్, కార్యకర్తలు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మన శరీరం ఎంత ఉష్ణోగ్రతను తట్టుకుంటుంది..?

### - ఎన్ని డిగ్రీల వద్ద కాలిపోతుంది..?

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మే 23, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ముఖ్యంగా గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఎండలు మరింత మండిపోతున్నాయి. పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.5 డిగ్రీలు, సూర్యాపేట జిల్లాలో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రికార్డు స్థాయి వేడి కారణంగా ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

మండుతున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మన శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. 45 డిగ్రీల సెల్సియస్ దాటిన తర్వాత కేవలం చెమటలు పట్టడమే కాదు, శరీరంలోని అంతర్గత అవయవాలపై కూడా ఒత్తిడి పెరుగుతుంది. అసలు మానవ శరీరం ఎంత వేడిని తట్టుకోగలదు? ఏ ఉష్ణోగ్రత వద్ద చర్మం దెబ్బతినడం ప్రారంభమవుతుంది? ఈ విషయాలను శాస్త్రీయంగా, సులభంగా అర్థం చేసుకుందాం.

మన శరీరం సక్రమంగా పనిచేయడానికి ఒక నిర్దిష్ట అంతర్గత ఉష్ణోగ్రత అవసరం. సాధారణంగా మానవ శరీర ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్ (98.6ఫీ) వద్ద ఉంటుంది. బయట వాతావరణం ఎంత వేడిగా ఉన్నా, శరీరం తన అంతర్గత ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచేందుకు ప్రయత్నిస్తుంది.

బయట వేడి పెరిగినప్పుడు శరీరం తనను తాను చల్లబరుచుకోవడానికి కొన్ని సహజ ప్రక్రియలను ఉపయోగిస్తుంది.

చెమట పట్టడం: చర్మంపై వచ్చే చెమట ఆవిరి కావడం ద్వారా శరీరం చల్లబడుతుంది.

రక్త ప్రసరణ పెరగడం: గుండె వేగంగా పనిచేస్తూ రక్తాన్ని చర్మం వైపు పంపిస్తుంది. దీంతో శరీరంలోని వేడి బయటకు విడుదల అవుతుంది.

శ్వాస వేగం పెరగడం: వేగంగా శ్వాస తీసుకోవడం ద్వారా కూడా కొంత వేడి బయటకు వెళ్తుంది.

45 డిగ్రీల సెల్సియస్ దాటితే ఏమవుతుంది..?

ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే ఎక్కువకు చేరినప్పుడు శరీరం తనను తాను చల్లబరుచుకోవడం కష్టమవుతుంది. తీవ్రమైన వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ సరిగా పనిచేయకపోవచ్చు. చెమట ద్వారా శరీరం చల్లబడకపోతే అంతర్గత ఉష్ణోగ్రత ప్రమాదకరంగా పెరిగి వడదెబ్బ (హీట్ స్ట్రోక్) తగులుతుంది.

హీట్ స్ట్రోక్‌కు సకాలంలో చికిత్స అందించకపోతే మెదడు, గుండె, కిడ్నీలు వంటి ముఖ్య అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. తీవ్ర స్థితిలో ఇది ప్రాణాపాయానికి కూడా దారి తీస్తుంది.

చర్మం ఎంత వేడిని తట్టుకోగలదు..?

మానవ చర్మం కూడా ఒక నిర్దిష్ట స్థాయి వరకు మాత్రమే వేడిని తట్టుకోగలదు. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం 44 డిగ్రీల సెల్సియస్ దాటిన దగ్గర నుంచే చర్మ కణజాలంపై ప్రభావం ప్రారంభమవుతుంది. అయితే అది వెంటనే కనిపించకపోవచ్చు. పొడి వేడి పరిస్థితుల్లో మన చర్మం కొద్దిసేపు 48 డిగ్రీల సెల్సియస్ వరకు తట్టుకోగలదు. కానీ ఉష్ణోగ్రత 50 డిగ్రీల సెల్సియస్ దాటిన తర్వాత చర్మ కణజాలం వేగంగా దెబ్బతినడం ప్రారంభమవుతుంది. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ చర్మం దెబ్బతినే వేగం కూడా పెరుగుతుంది. ఉదాహరణకు, 50ఓజ వేడి ఉన్న నీరు లేదా వస్తువు చర్మాన్ని కొద్ది నిమిషాలు తాకితే చర్మ కణజాలం దెబ్బతినడం ప్రారంభమవుతుంది. అదే 55ఓజ వద్ద అయితే కేవలం కొన్ని సెకన్లలోనే చర్మం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. 60ఓజ వద్ద అయితే చాలా తక్కువ సమయంలోనే తీవ్రమైన కాలిన గాయాలు సంభవించవచ్చు. ప్రత్యేకంగా వేడి నీరు, ఆవిరి లేదా తేమ ఉన్న వేడి మరింత ప్రమాదకరం. ఎందుకంటే తేమ వేడిని చాలా వేగంగా చర్మానికి బదిలీ చేస్తుంది. దీంతో చర్మం తక్కువ సమయంలోనే తీవ్రంగా దెబ్బతింటుంది.

వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అనవసరంగా బయట తిరగకూడదు. దాహం వేయకపోయినా తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగాలి. లేత రంగు, సుతిమెత్తని కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, సన్‌గ్లాసెస్ వాడాలి. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తపడాలి. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, అధిక చెమటలు, కళ్లు తిరగడం, శరీరం వేడెక్కిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. రికార్డు స్థాయి ఎండలు నమోదవుతున్న ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మాత్రమే వడదెబ్బ, డీహైడ్రేషన్, చర్మ సమస్యల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చు.

# సొంత తమ్ముడి భూమిపై అన్న దౌర్జన్యం



## - న్యాయం చేయాలని వేడుకుంటున్న బాధితుడు

గజ్వేల్ మండలం, 23 మే 2026 : సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో అన్నదమ్ముల మధ్య భూవివాదం ముదిరింది. సొంత అన్నే తన భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తూ, పంటను నాశనం చేస్తున్నాడంటూ బాధితుడైన రైతు మద్ది భూపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అహ్మదిపూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 574, 578, 579 లలో తనకు 6 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, తమ తల్లిదండ్రుల నుంచి తమ అన్నదమ్ములందరికీ సరిసమానంగా భూమి వాటాలు వచ్చాయని చెప్పారు. తన భూమికి ఆనుకొనే తన సొంత అన్న మద్ది రాజిరెడ్డి భూమి కూడా ఉందన్నారు. అయితే, గత కొంతకాలంగా అన్న రాజిరెడ్డి దౌర్జన్యంగా తన భూమిలోకి చొరబడుతున్నాడని భూపాల్ రెడ్డి ఆరోపించారు. తాను సాగు చేసుకుంటున్న పంటను చెడగొట్టడమే కాకుండా, పొలంలోని పైప్‌లైన్లను విరగ్గొట్టి తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని, భూమిని అక్రమంగా లాక్కోవాలని చూస్తున్నాడని మండిపడ్డారు. ఈ దౌర్జన్యంపై గత ఐదు నెలల క్రితమే పోలీసులను ఆశ్రయించాను అని, వారు కేసు నమోదు చేసినప్పటికీ, ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండానే కేసును క్లోజ్ చేశారన్నారు. గ్రామంలోని పెద్దమనుషులు వచ్చి రాజిరెడ్డికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆయన వినడం లేదన్నారు. నాపై, నా కుటుంబంపై నిరంతరం దౌర్జన్యానికి దిగుతున్నాడన్నారు. సొంత అన్న చేస్తున్న అన్యాయంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నానని, ప్రాణభయంతో బతుకుతున్నామని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లా కలెక్టర్, గజ్వేల్ ఆర్డీవో, గజ్వేల్ తహశీల్దార్, గ్రామ సర్పంచ్ తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. సమగ్ర విచారణ జరిపి, దౌర్జన్యానికి దిగుతున్న రాజిరెడ్డిపై చర్యలు తీసుకుని, తనకు మరియు తన కుటుంబానికి భూమి విషయంలో పూర్తి న్యాయం చేయాలని బాధితుడు అధికారులను వేడుకుంటున్నారు.

# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం మాది

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తా
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తున్నా
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- తుర్కయంజాల్, తొర్రూర్ డివిజన్లలో పర్యటన
- అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



ఇబ్రహీంపట్నం, మే 23 (విజన్ ఆంధ్ర ) : బీఆర్ఎస్ మాదిరిగా ప్రజలను మాటలతో మభ్యపెట్టేది లేదని, చేతలతో చేసి చూపించేది కాంగ్రెస్ ప్రభుత్వమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రూపురేఖలు మార్చటమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని తొర్రూర్ డివిజన్ పరిధిలోగల మునగనూర్, ఇంజాపూర్, బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని రాగన్నగూడ, కమ్మగూడ, యంజాల్ లోని పలుకాలనీల్లో ఆయన పర్యటించారు. రూ. 8.9కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కాలనీల్లో ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా ప్రత్యేక చొరవతో హెచ్ఎండీఏ ద్వారా ఈ నిధులను మంజూరు చేయించి, రోడ్ల నిర్మాణం పూర్తిచేయించినట్లు చెప్పారు. ఊరూవాడా మౌలిక సదుపాయాల కొరత లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేస్తూనే, మరోవైపు పేదల కోసం సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలుచేస్తున్నామన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలనే కాకుండా, ఏళ్ల తరబడిగా నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలన్నింటికి ఓ పరిష్కారం చూపుతున్నట్లు మల్ రెడ్డి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు తనతో కలిసి రావాలని, రాజకీయాలకతీతంగా నిధులు అందజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దీర్ఘకాలిక లక్ష్యంతో చేస్తున్న కార్యక్రమాలకు బీఆర్ఎస్ అడ్డుతగులుతోందని, ఇదిలా కొనసాగితే ఆ పార్టీ నేతలకు ప్రజలు గతానికి మించిన రీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, తొర్రూరు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోశిక ఐలయ్య, పీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, నాయకులు ధనరాజ్ గౌడ్, శేఖర్ గౌడ్, బొక్క వంశీధర్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఫిన్ సెంటర్‌లో చట్నీ వివాదం -

- యజమానిపై కత్తితో దాడి చేసిన వ్యక్తి
- పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

పేట్ బషీరాబాద్, మే 23 (విజన్ ఆంధ్ర); పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కె పి ఎన్ ఫ్రెష్ ఎదురుగా జై భవాని టిఫిన్ సెంటర్ వద్ద జరిగిన చిన్న వివాదం ఘర్షణకు దారితీసి, కత్తితో దాడి వరకు వెళ్లిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రామేశ్వర్ శివాజీ సఖరే అనే వ్యక్తి నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్‌లో, గత నాలుగు సంవత్సరాలుగా పార్థమేశ్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. తేదీ 23.05.2026న ఉదయం సుమారు 09.30 గంటల సమయంలో షాప్‌లో ఒక కస్టమర్ టిఫిన్ తీసుకునేందుకు వచ్చాడు. ఈ క్రమంలో అదనపు చట్నీ విషయంలో పార్థమేశ్‌తో కస్టమర్‌కు వాగ్వాదం చోటుచేసుకుంది. మాటలతో మొదలైన గొడవ శారీరక దాడికి దారితీయగా, కస్టమర్ పార్థమేశ్‌పై చేయి చేసుకున్నాడు. వివాదాన్ని అదుపులోకి తెచ్చేందుకు షాప్ యజమాని ఇద్దరినీ సముదాయించి పరిస్థితిని సద్దుమణిగేలా ప్రయత్నించారు. అయితే ఆ వ్యక్తి అక్కడితో ఆగకుండా, పక్కనే ఉన్న ఉల్లిపాయలు, కూరగాయలు కోసే కత్తిని తీసుకుని పార్థమేశ్‌పై దాడికి యత్నించాడు. మధ్యలో యజమాని అడ్డుకునే ప్రయత్నం చేయగా, అతనిపైనా కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో దాడికి పాల్పడిన వ్యక్తిని గోషామహల్ హరీష్ గా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై టిఫిన్ సెంటర్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

- యువత బీజేపీ వైపు అడుగులు వేయడం హర్షణీయం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు
- ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం
- బీజేపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ భూర నర్సయ్య గౌడ్
- బీజేపీలో చేరిన స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సురేష్

ఇబ్రహీంపట్నం, మే 23 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు అన్నారు. శనివారం ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని 53, 56 డివిజన్ పరిధిలో మన్నెగూడ జేఎంఆర్ ఫంక్షన్ హాల్లో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బాసరాజు సురేష్, 200 మంది యువకులు బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ భూర నర్సయ్య గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, తదితరులు సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి యువత బీజేపీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. దేశంలో క్లిష్టమైన



పరిస్థితులను కూడా మోడీ ఎదుర్కొంటున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు నామమాత్రం పెంచితే కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వాల హాయంలో చేయలేని అభివృద్ధి, సంక్షేమాన్ని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో చేసి చూపించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోడీ నాయకత్వంలో ప్రజల సంక్షేమం కోసం బీజేపీ పని చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కేవలం బీజేపీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. అటల్ పెన్షన్ యోజన పథకం కింద వృద్ధాప్య పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల వరకు వైద్యం అందిస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పారదర్శకతతో కూడిన అవినీతి, రహితమైన ప్రజల సంక్షేమాన్ని ముందుంచే పరిపాలనను తప్పకుండా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు, బోసుపల్లి ప్రతాప్, కొప్పు భాషా, మర్రిపల్లి అంజయ్య యాదవ్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, నోముల దయానంద్ గౌడ్, కొత్త అశోక్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి, కందాల బల్ దేవ్ రెడ్డి, బచ్చిగల్ల రమేష్, నాయిని సత్యనారాయణ, కరాడి అనిల్ కుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్ సిద్ధం భానుప్రియ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో

# 'బడి బాట'

### పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత!

మల్హర్, మే 23 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 'ఆచార్య జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోనే ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను చాటుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు.పాఠశాలకు చెందిన ఎం. ప్రణవి 564 మార్కులతో జిల్లా టాపర్గా నిలిచి పాఠశాల కీర్తిని దశదిశలా చాటింది. అలాగే కె. లాస్య 560 మార్కులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే 3వ టాపర్ సాధించింది. వీరితో పాటు ఎన్ . అశ్విత 540 మార్కులతో , ఎండి హమీర్ హుస్సేన్ 534, సహా మొత్తం 12 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ఘన విజయం సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం బోధన, ఉచిత సదుపాయాలు అందిస్తున్నామని ఉపాధ్యాయ బృందం పేర్కొంది. తల్లిదండ్రులు తమ పిల్లలను తాడిచర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వనపర్తి కుమారస్వామి కోరారు.

# వడదెబ్బతో జేసీబీ ఆపరేటర్ మృతి



మల్హర్, మే 23 విజన్ ఆంధ్ర: మండలంలోని రుద్రారం గ్రామంలో పని చేస్తుండగా వడదెబ్బకు గురై ఓ జేసీబీ ఆపరేటర్ మృతి చెందాడు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బినోద్.. కాటారం మండలం గంగారం ఎక్స్ రోడ్డు వద్ద ఉంటూ జేసీబీ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. శుక్రవారం రుద్రారం గ్రామ సమీపంలో జేసీబీ నడుపుతుండగా ఎండ తీవ్రతకు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతడిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు స్వస్థలమైన జార్ఖండ్కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి బినోద్ మృతి చెందాడు.

# పుణ్యస్నానాలు ఆచరించేముందు భద్రత పాటించాలి..

**నదిలో ప్రవాహం, లోతు ప్రాంతానికి వెళ్ళారాదు..!**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..!**



మహాదేవపూర్ మే 23 (విజన్ ఆంధ్ర) : సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ల వద్దకు భారీగా తరలివస్తున్న భక్తులు తప్పనిసరిగా గుర్తించిన ఘాట్ల వద్దనే పవిత్ర స్నానాలు ఆచరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. అనధికారికంగా గుర్తించని ఇతర ప్రాంతాల్లో స్నానాలు చేయడం ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. నదిలో ప్రవాహం, లోతు వంటి అంశాలు పరిగణనలోకి తీసుకుని అధికారులు భద్రతా చర్యలు చేపట్టిన పుష్కర ఘాట్లను మాత్రమే వినియోగించాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తుల ప్రాణ భద్రత దృష్ట్యా జిల్లా యంత్రాంగం సూచనలు, నలహాలు తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు. ఇప్పటికే ఘాట్ల వద్ద రక్షణ సిబ్బంది, ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, మరియు అవసరమైన ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. ఎలాంటి అప్రమత్తత లేకుండా ఇతర ప్రాంతాల్లో స్నానాలు చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అందువల్ల భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించి, అధికారుల మార్గదర్శకాలను పాటిస్తూ సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు,

# పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు..!

**పుష్కరాలకు క్రమంగా పెరుగుతున్న భక్తులు..!**

**భక్తుల సౌకర్యమే లక్ష్యంగా యంత్రాంగం ఏర్పాట్లు ...!**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ...!**



మహాదేవపూర్ మే 23 (విజన్ ఆంధ్ర ) సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా మూడవ రోజు కాళేశ్వరం త్రివేణి సంగమంలో భక్తుల రద్దీ క్రమంగా పెరుగుతోంది. మండుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తూ స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత షటిల్ సర్వీసులు ఏర్పాటు చేయడంతో భక్తులు సులభంగా ఘాట్లకు చేరుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భక్తులు కాళేశ్వరం ప్రధాన ఆలయాన్ని సందర్శించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే శుభానంద దేవి, సరస్వతి మాతలను దర్శించుకుంటున్నారు.
ప్రతిరోజూ నిర్వహిస్తున్న స్వామివారి కల్యాణం, ప్రత్యేక హోమాలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. సరస్వతి ఘాట్ వద్ద సాయంత్రం నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. హారతి అనంతరం సాంస్కృతిక కళా ప్రదర్శనలు, పండితుల ప్రవచనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.
వివిధ ప్రాంతాల నుండి స్వామీజీలు విచ్చేసి ప్రవచనాలు అందించడంతో భక్తుల రాక మరింతగా పెరుగుతోంది. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సరఫరా, చలువ పందిళ్లు, మిస్ట్ ఫాగ్ స్ప్రింక్లర్లు ద్వారా నీటి జల్లులు పడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం ద్వారా భక్తులు సేదతీరుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహిస్తోంది.

# బీజేపీ నేత వల్దాస్ రాజ్ కాళభైరవ హౌస్ అరెస్ట్



భువనగిరి మే 23(విజన్ ఆంధ్ర) : సీఎం రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ ను ముందస్తు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఒక్కటే చెప్పదల్చుకున్న భస్వాపురం ప్రాజెక్ట్ భూ నిర్వాసితుల సమస్య యాదాద్రి జిల్లాలోని పెద్ద సమస్య అని,భూములు దాదాపుగా 1740 ఎకరాలు, ఇండ్లు, భూములు ప్రాజెక్ట్ లో ముంపు గురౌతున్నాయి అని, 14 సంవత్సరాలుగా నష్ట పరిహారం ఇవ్వడం లేదు అని, నూతన గ్రామ అభివృద్ధి జరగడం లేదు అని తెలిపారు . ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజులలో నష్టపరిహారం ఇస్తా అన్నావు, భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తానన్నావు, ఆ మాట ఎక్కడ పోయిందని అన్నారు..
మెని ఫోస్టో లో రైతులకు ఇచ్చిన హామీలు ఏక్కడపోయినాయని ప్రశ్నిస్తున్నామనారు. అరెస్టు చేపిస్తావ్ మీకు, నీ ప్రభుత్వానికీ రోజులు దగ్గర పడ్డాయన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం కూడా ప్రశ్నించే గొంతులను ఈ విధంగా అనచి వేసే ప్రయత్నం చేస్తే ఇప్పుడు ఆ పార్టీలు ఏస్థితిలో ఉన్నాయన్నాయో చూడాలని అన్నారు., 12 గంటలు పాటు హౌస్ అరెస్ట్ చేసి బందించారన్నారు.
ప్రజలలో వ్యతిరేకతా నీపై,నీ ప్రభుత్వం పై వచ్చిందన్నారు.
నువ్వు వేరే విధంగా భయ బ్రాంతులకు గురిచేసిన, అరెస్ట్ లు చేసిన ప్రశ్నించే గొంతులను అనచి వెయ్యలేవ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించినారు.
రాబోయే రోజులలో ఈ నియోజకవర్గ ప్రజలే నీకు తగిన గుణపాఠం తెలుపుతారని అన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**- జాతీయ రహదారుల అధికారులకు భూమిని త్వరితగతిన అప్పగించాలని ఆదేశం**

**- ఆర్డీఓ చంద్రకళతో కలిసి రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్**

గజ్వేల్, 23 మే 2026 (విజన్ ఆంధ్ర) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజనల్ రింగ్ రోడ్ భూ సేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన వేగంగా పూర్తి చేసి, నేషనల్ హైవే అధికారులకు భూమిని అప్పగించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని సమీకృత కార్యాలయ సముదాయంలోని ఆర్డీఓ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయడం కోసం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రకళతో కలసి ఆమె అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ప్రతిష్టాత్మక పెద్ద ప్రాజెక్టు మన జిల్లాలోని రాయపోల్, వర్గల్, మర్కుక్, గజ్వేల్, జగదేవపూర్ మండలాల ద్వారా వెళ్తుందని తెలిపారు. కావున ఈ మండలాల్లో భూ సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చెయ్యాలని స్పష్టం చేశారు. ఆయా మండలాల వారీగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించారు. ప్రతి గ్రామానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకుని భూ సేకరణ చేయాలని సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు రావడం వలన ఆయా ప్రాంతాలు భవిష్యత్తులో ఎలా అభివృద్ధి చెందుతాయో ప్రజలకు, రైతులకు క్లుప్తంగా వివరించాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో భూమిని సేకరించి, బాధితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందిన తర్వాతే.. వారి నుండి భూమిని రెవెన్యూ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ మొత్తం ప్రక్రియను ఆర్డీఓ ఆధ్వర్యంలో తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ పూర్తయిన వెంటనే నియమావళి ప్రకారం ఆ భూమిని నేషనల్ హైవే అధికారులకు అప్పగించాలని కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐకేపీ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్ ప్రభుదాస్

పెద్ద శంకరంపేట్: మే 23:విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండలంలోని కమలాపూర్, జుక్కల్, బురుగుపల్లి, కొత్తపేట ఐకేపీ కేంద్రాలను తహశీల్దార్ ప్రభుదాస్ పరిశీలించారు. ధాన్యం తూకం ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అనంతరం కమలాపూర్ లో సప్తగిరి, శ్రీనివాస అగ్రో రైస్ మిల్లులను సందర్శించి అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి మిల్లులో సుమారు ఇరవై మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

## చెరువులో పడి మహిళ మృతి



షాబాద్, మే 23 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండలంలోని అంతారం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కావలి సుజాత భర్త వెంకటేశ్ (వయసు 40 సం)చెరువులో పడి మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఆమెకు కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని తెలిసింది. శనివారం షాబాద్ పహిల్మాన్ చెరువు వద్దకు వెళ్లిన మహిళ అనుకోకుండా నీటిలో పడిపోయినట్లు, ఈ కారణంగా ఆమె మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి సోదరిని పిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# గాజులరామారంలో ఫుట్ పాత్ 'ఆక్రమణల'పై ఉక్కుపాదం!

**ఉషా ముళ్లపూడి--రామ్‌కీ రోడ్డులో మున్సిపల్ సిబ్బంది భారీ డ్రైవ్.. జేసీబీలతో ఆక్రమ నిర్మాణాల కూల్చివేత**



గాజులరామారం, మే 23: (విజన్ ఆంధ్ర); రహదారుల ఆక్రమణదారులు, ఫుట్‌పాత్ వ్యాపారులపై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కుపాదం మోపారు. గాజులరామారం పరిధిలోని ప్రధాన రహదారిపై శనివారం భారీ ఎత్తున ఆక్రమణల తొలగింపు డ్రైవ్ చేపట్టారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు.. సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు స్వయంగా రంగంలోకి దిగి ఈ ముమ్మర రక్షణ చర్యలను పర్యవేక్షించారు.

జేసీబీలతో రంగంలోకి..

ఉషా ముళ్లపూడి ఆసుపత్రి రోడ్డు నుంచి రామ్‌కీ అపార్ట్‌మెంట్స్ వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న అనధికారిక కట్టడాలపై అధికారులు నిఘా పెట్టారు. రహదారిని ఇరుకుగా మారుస్తూ ఏర్పాటు చేసిన తాత్కాలిక షాపులు, తోపుడు బండ్లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన తాత్కాలిక షెడ్లను మున్సిపల్ సిబ్బంది జేసీబీల సహాయంతో తొలగించారు.

ట్రాఫిక్ కష్టాలు.. పాదచారుల ఇబ్బందులు

"ఈ మార్గంలో రోజురోజుకూ వాహనాల రద్దీ పెరుగుతోంది. దానికి తోడు ఇరువైపులా వెలిసిన ఆక్రమణల వల్ల ట్రాఫిక్ సమస్యలు జఠిలమవుతున్నాయి. నడవడానికి ఫుట్‌పాత్‌లు లేకపోవడంతో పాదచారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని రోడ్డుపై నడవాల్సి వస్తోంది. వరుస ప్రమాదాల నేపథ్యంలోనే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాం అని మున్సిపల్ అధికారులు తెలిపారు.

మళ్లీ ఆక్రమిస్తే జప్తు తప్పదు: డిప్యూటీ కమిషనర్ హెచ్చరిక

ఆక్రమణల తొలగింపు అనంతరం డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు మాట్లాడుతూ రహదారులను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ప్రజా రవాణా వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎవరైనా మళ్లీ రోడ్లపైకి వస్తే కేవలం హెచ్చరికలతో వదిలిపెట్టబోమని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి వ్యాపార సామగ్రిని పూర్తిగా జప్తు చేస్తామని స్పష్టం చేశారు. నగర రవాణా వ్యవస్థ సజావుగా సాగడానికి, ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్క వ్యాపారి మున్సిపల్ నిబంధనలను పాటించాలని, నగర శ్రేయస్సు కోసం అధికారులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది, స్థానిక రెవెన్యూ అధికారులు, మున్సిపల్ రక్షణ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు జాప్యంపై మండిపడ్డ రైతులు

**- రోడ్డుపై ధర్నా, రాస్తారోకో**

గజ్వేల్ నియోజకవర్గం, 23 మే 2026 (విజన్ ఆంధ్ర) : ఐకేపీ కేంద్రాల ద్వారా వడ్ల కొనుగోలులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ గ్రామంలో రైతులు రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వారానికి పైగా ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు, తక్షణమే అధికారులు స్పందించి వడ్ల సేకరణను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఐకేపీ కేంద్రానికి ధాన్యం తెచ్చి వారం రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశం మేఘావృతమై ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, ఒకవేళ వర్షం వస్తే ధాన్యం తడిసి ముద్దయి తాము కోలుకోలేని నష్టాల పాలవుతామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరించాలని కోరారు. ఈ నిరసనలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. మా గ్రామం మీదుగానే లారీలు గోడౌన్లకు వెళ్తున్నప్పటికీ, ఇక్కడి కేంద్రంలో మాత్రం వడ్ల సేకరణ చేపట్టకపోవడం దారుణం. అధికారులు, ఐకేపీ నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరించి, తక్షణమే అంగడి కిష్టాపూర్ కేంద్రానికి లారీలను పంపించి వడ్లను తరలించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో సెంట్రింగ్

# కార్మికుల ఆందోళన..!

**- కార్మికులకు ఆర్థిక సహాయం, ఈ.ఎస్.ఐ. కార్డులు, పెన్షన్ కల్పించాలని డిమాండ్**

ఉప్పల్, మే 23 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మల్లాపూర్ జోన్ ఆధ్వర్యంలో ఎల్బాంట్ చౌరస్తా వద్ద సెంట్రింగ్ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించిన 12 డిమాండ్లతో గోడపత్రికను విడుదల చేశారు.

సెంట్రింగ్ పనులు చేసే ప్రతి కార్మికుడికి రూ.51 వేల ఆర్థిక సహాయం అందించాలని, కార్మికులకు ఈఎస్ఐ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే 55 ఏళ్లు పైబడిన కార్మికులకు నెలకు రూ.3 వేల పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పి. వీరప్ప, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం. శేఖర్ రెడ్డి, ఖజాంచి పి. గంగాధర్, సీసీఎం పుట్ట కంక చంద్రం, సంయుక్త కార్యదర్శులు పి. రామ్ రెడ్డి, ఈ. గణేష్ రెడ్డి, ఎ. నాగార్జున పాల్గొన్నారు. సలహాదారులు భీమ్‌రావు, పి. మోహన్ రెడ్డి, జగన్, గోవర్ధన్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగవద్దు

**- ఐకెపి కేంద్రాలను పరిశీలించిన పేట తాసిల్దార్ ప్రభుదాస్**

పెద్ద శంకరంపేట్: మే 23. విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని పేట తాసిల్దార్ ప్రభుదాస్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కమలాపూర్, జూకల్ ,కొత్తపేట్, బూరుగుపల్లి, లలో ఏర్పాటుచేసిన వారి ధాన్యము కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కమలాపూర్ లోని సప్తగిరి, శ్రీనివాస అగ్రో రైస్ మిల్లులను సందర్శించి అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి మిల్లులో సుమారు 20 మంది హమాలీలు అందుబాటులో ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లర్లకు లారీలలో వెంటనే ధాన్యాన్ని పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, తాసిల్దార్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.


ప్రియ మిత్రులందరికీ వందనాలు..

నా ద్వితీయ కుమారుడు ఎస్ ఎస్ వర్మ నిర్మాణ దర్శకత్వం లో (గువేరా ఫిల్మ్స్ ) చిత్ర నిర్మాణం పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ క్రమంలో సినిమా టైటిల్ ను ఈనెల 25 న ప్రకటించబోతున్నందుకు సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమానికి హాజరై మా అబ్బాయిని ఆశీర్వదించగలరని మనవి చేస్తున్నాను.

మీ

బిక్షపతి సుంకరి

సీనియర్ జర్నలిస్టు.





## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా లో భాగంగా యువజన,క్రీడల శాఖ పర్యాటకం శాఖ వారం

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,మే23, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల యాక్షన్ ప్లాన్) కార్యక్రమంలో వారము ( 18 మే నుండి 23 మే 2026 వరకు ) యువజన మరియు క్రీడల శాఖ అలాగే పర్యాటకం శాఖ వారం నిర్వహించినట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఉ జిల్లా పర్యాటకం అధికారి (ఇంచార్జ్) శ్రీమతి ఐ. విజయ కుమారి శనివారం రోజు ఒక ప్రకటన తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ రోజు యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ సాధన కార్యక్రమం నిర్వహించామనిమే11న జాబ్ మేళాలో ఎంపికైన బాలబాలికలకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆధ్వర్యంలో ఉద్యోగ ప్రతిపాదన లేఖలు అందజేసినట్లు పేర్కొన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యాటక బ్రాండింగ్ కిట్స్ జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి ఇప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,



అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి. విజేందర్ రెడ్డి, జియో ఇండస్ట్రీస్ డి.వినయ్ కుమార్ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక,జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జి.ఝాన్సీ రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహణ.

**- రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా ఏళ్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్ ఏకగ్రీవ ఎన్నిక**

**- జర్నలిస్టుల సంక్షేమం కోసం విస్తృత కార్యాచరణ చేపడతామని నూతన కమిటీ స్పష్టీకరణ**

కాప్రా /మే 22 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఈనెల 22వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని పద్మిని హోటల్‌లో నిర్వహించారు. సమావేశంలో సంఘం తదుపరి కార్యాచరణపై చర్చించి రాష్ట్ర ఉత్సవ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యదర్శి వర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఏళ్ల సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా ఇడపాక సురేష్, కోశాధికారిగా నెమ్మది వెంకన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరుణ్‌ను తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు కట్కూరి మల్లేష్ ఆధ్వర్యంలో కమిటీ



సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

పదవులు పొందిన సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కమిటీ పరిధిని విస్తరించి, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతమైన కార్యాచరణ చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్, వ్యవస్థాపక నాయకులు ఆర్. మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు గంగన్న, ఉపాధ్యక్షులు బాబు, మహేందర్, పురుషోత్తం, వెంకటస్వామి, మహేష్, సాయిలు, సెక్రటరీ నాగేష్ తదితర కమిటీ సభ్యులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో హత్య కేసు ఛేదన

**చిన్న భార్య అరెస్ట్ -- జుడీషియల్ రిమాండ్‌కు తరలింపు**

**- వివరాలు వెల్లడించిన సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్**

అక్కన్నపేట మే 23 విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మంచినీళ్లబండ గ్రామంలో సంచలనం రేపిన బోయిని రాజ్యలక్ష్మి హత్య కేసును పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. దొంగతనం ముసుగులో జరిగిన ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు వెల్లడించారు. కేసులో నిందితురాలైన చిన్న భార్య బోయిని రాధను అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు రష్మీ పెరుమాళ్ తెలిపారు.

మంచినీళ్లబండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య (52) వ్యవసాయంతో పాటు హమాలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి పెద్ద భార్య రాజ్యలక్ష్మి, చిన్న భార్య రాధ ఉండగా ముగ్గురూ కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. ఈ నెల 21న కనకయ్య హమాలీ పనుల నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్లాడు. అదే రాత్రి ఇంట్లోకి గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రాజ్యలక్ష్మిపై దాడి చేసి మెడలోని బంగారు పుస్తెల తాడు ఎత్తుకెళ్లినట్లు కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు. తీవ్ర గాయాలపాలైన రాజ్యలక్ష్మిని 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.



ఘటనపై అనుమానం వ్యక్తం చేసిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. కుటుంబ కలహాల నేపథ్యంలో పెద్ద భార్య రాజ్యలక్ష్మి తరచూ చిన్న భార్య రాధను అనుమానిస్తూ అవమానించేదని తెలిసింది. ఈ క్రమంలో 21వ తేదీ రాత్రి ఇద్దరి మధ్య గొడవ జరగగా, కోపోద్రిక్తురాలైన రాధ ఇంట్లో ఉన్న కర్రతో రాజ్యలక్ష్మి తలపై దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం తాను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు మెడలోని బంగారాన్ని దాచిపెట్టి, దొంగలు హత్య చేసి బంగారం దోచుకెళ్లినట్లు నాటకం ఆడినట్లు దర్యాప్తులో తేలింది.

పోలీసులు నిందితురాలు బోయిని రాధను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం జుడీషియల్ రిమాండ్ విధించింది.

ఈ సందర్భంగా రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, నకిలీ ఫిర్యాదులు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.